# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 140, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం -01 - ఆగష్టు - 2025


## అమెరికా, ట్రంప్ ఒత్తిడికి తలొగ్గకూడదు భారత ప్రభుత్వానికి శశిథరూర్ సూచన



వాణిజ్య ఒప్పందాలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్న థరూర్

భారత వాణిజ్యానికి అమెరికా అతిపెద్ద మార్కెట్ అని వెల్లడి

వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసమే టారిఫ్ హెచ్చరిక కావొచ్చన్న శశిథరూర్

## తమిళనాడులో ఎన్డీయేకు పన్నీర్ సెల్వం షాక్!



ఎన్డీయే నుంచి వైదొలిగిన మాజీ ముఖ్యమంత్రి

ఎన్డీయే నుంచి వైదొలిగినట్లు ప్రకటించిన మాజీ మంత్రి రామచంద్రన్

మార్నింగ్ వాక్‌లో స్టాలిన్‌తో ముచ్చటించిన తర్వాత ప్రకటన!

## ప్రపంచంలో అత్యధిక వలసదారులు భారత్ నుంచే

2024 నాటికి వరల్డ్‌వైడ్‌గా 1.85 కోట్ల మంది ప్రవాస భారతీయులు



ఇది ప్రపంచ వలసదారుల్లో 6 శాతం అన్న ఐక్యరాజ్యసమితి

ప్రపంచవ్యాప్తంగా 30.4 కోట్ల మంది అంతర్జాతీయ వలసదారులు

2020లో ఈ సంఖ్య 27.5 కోట్లుగా ఉన్నట్లు వెల్లడి



## సిగాచీ పరిశ్రమ పేలుడు.. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలు చేసిన కె. బాబురావు
- మృతుల కుటుంబాలకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదని పిటిషన్

## 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికకు మూడు నెలల సమయం ఉంది... సిద్ధంకండి

- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్
- తన తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్న కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్



హైదరాబాద్: పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మూడు నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని ఆయనపేర్కొన్నారు.సీజేఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం
# కాంగ్రెస్ చలో ఢిల్లీ

- ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొననున్న పీసీసీ చీఫ్, ఇతర నేతలు
- ధర్నా కోసం ప్రత్యేక రైలు.. ప్రతి జిల్లా నుంచి 50 మంది తరలింపు



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. వచ్చే నెల 5, 6, 7 తేదీల్లో ఢిల్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కార్యాచరణలో పాలుపంచుకోవాలని నిర్ణయించింది. మూడురోజుల పాటు కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఢిల్లీలోనే మకాం వేయనున్నారు. ఆగస్టు ఆరో తేదీన జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నాలో పార్టీ శ్రేణులు పాల్గొనేలా.. ప్రత్యేక రైలులో ప్రతి జిల్లా నుంచి కనీసం 50 మందిని పంపనుంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ప్రత్యేక రైలు ఈనెల ఆరో తేదీ ఉదయం కల్లా ఢిల్లీ చేరుకునేలా సమన్వయం చేయనుంది. ఢిల్లీలో పోరాటం నేపథ్యంలో రాష్ట్రంలో చేపట్టనున్న జనహిత పాదయాత్ర షెడ్యూల్‌ను కుదించారు. వాస్తవానికి ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే నెల ఆరో తేదీ వరకు ఆరు ఉమ్మడి జిల్లాల్లోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో జరగాల్సిన ఈ పాదయాత్రను వచ్చే నెల నాలుగో తేదీకి కుదించారు. నాలుగో తేదీ సాయంత్రం పాదయాత్ర ముగిసిన వెంటనే




ముఖ్య నేతలు ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు, పీసీసీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులతో పాటు ముఖ్య నాయకత్వమంతా ఢిల్లీలోనే ఉండి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో భాగస్వాములు కావాలని పీసీసీ పిలుపునిచ్చింది.

## సింగపూర్ పర్యటనతో 45వేల కోట్ల పెట్టుబడులు

అమరావతి: సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన విజయవంతమైందని, ఐదేళ్లలో రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. తాము ఎంవోయూలు చేయట్లేదని, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు పెట్టాలని జూమ్‌కాల్ ద్వారా ఆర్సెల్లార్ మిత్తల్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్లు





## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు పట్ల స్పందించిన తెలంగాణ బీజేపీ చీఫ్

సుప్రీంకోర్టు తీర్పు మంచి పరిణామమన్న రామచందర్ రావు

## ధన్‌ఖడ్ ఏమన్నారో అందరికీ తెలుసు.. 'సుప్రీం' తీర్పుపై తెలంగాణ స్పీకర్



సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందన

"సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా

గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం

సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు

హైదరాబాద్: ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో

## అసెంబ్లీకి హాజరు పై జగన్ కీలక నిర్ణయం



అమరావతి: మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2024 ఎన్నికల తరువాత 11 సీట్లకే పరిమితం అయిన వైసీపీ ప్రతిపక్ష హోదా డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి దూరంగా ఉన్నారు. మారుతున్న రాజకీయ పరిణామాలతో జగన్ తన నిర్ణయం మార్చుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల హాజరు పైన పార్టీ ముఖ్య నేతలకు ఇప్పటికే సమాచారం ఇచ్చారు. కాగా, ఇటు వచ్చే నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు

# బాబు విషబీజాలు..
# ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు

- మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?
- అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్
- ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?
- రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు..




నెల్లూరు: రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది.

## అమరావతి ఇన్ నేచర్ కాన్సెప్టుతో రాజధాని నిర్మాణం



గ్రీన్ బెల్ట్ , బఫర్ జోన్లలో దేశీయ వృక్ష జాతులు ఉండేలా చూడాలని సూచన

ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యోగాగురు బాబారామ్ దేవ్ నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలని స్పష్టం

అమరావతి: రాజధాని అమరావతి నగరాన్ని అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతి ఇన్ నేచర్ అనే కాన్సెప్టుతో హరిత ప్రణాళికల్ని అమలు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మితం అవుతున్న ప్రధాన ట్రంక్ రోడ్లు, అనుబంధ రహదారులు, ఎల్పీఎస్ లేఅవుట్ల వద్ద నిర్మించే రహదారులు, బఫర్ జోన్లు, గ్రీన్ జోన్లు, ముఖ్యమైన కూడళ్లను అత్యంత ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు వీలుగా పచ్చదనాన్ని పెంపొందించాలని సీఎం స్పష్టం చేశారు. రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఔషధ మొక్కలు నాటటంతో

## పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం



- జగన్ నెల్లూరు పర్యటనపై హోంమంత్రి అనిత స్పందన
- నెల్లూరు వచ్చిన జగన్
- బంగారుపాళ్యం వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని ఆరోపణ

శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

జనరల్ న్యూస్

శుక్రవారం - 01 - ఆగస్ట్ - 2025

## అమెరికా, ట్రంప్ ఒత్తిడికి తలొగ్గకూడదు
## భారత ప్రభుత్వానికి శశిథరూర్ సూచన

ఢిల్లీ: భారత ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి తలొగ్గకుండా జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. భారత దిగుమతులపై 25 శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా టారిఫ్ అంశంపై శశిథరూర్ స్పందించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు జరుగుతున్న తరుణంలో అమెరికా నుంచి ఇలాంటి ప్రకటన సరికాదని ఆయన అన్నారు. భారత వాణిజ్యానికి అమెరికా అతిపెద్ద మార్కెట్ అని, మన ఎగుమతులే 87 – 90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయని వెల్లడించారు. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చని ఆయన అన్నారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం చేస్తుందని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించవచ్చని తెలిపారు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థంలేనివిగా ఉన్నాయని ఆయన అన్నారు. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉందని వ్యాఖ్యానించారు. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేమని ఆయన అన్నారు. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలని శశిథరూర్ అన్నారు. ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని శశిథరూర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఏం జరుగుతుందనేది చర్చలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. అమెరికా ఒత్తిడికి మాత్రం తలొగ్గకూడదని వ్యాఖ్యానించారు.

## తమిళనాడులో ఎన్డీయేకు పన్నీర్ సెల్వం షాక్!

ఢిల్లీ: తమిళనాడు రాజకీయాల్లో ఎన్డీయేకు ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలిగారు. ఈ మేరకు మాజీ మంత్రి, పన్నీర్ సెల్వంకు నమ్మినబంటు అయిన రామచంద్రన్ ప్రకటించారు. ఎన్డీయే నుంచి బయటకు వస్తున్నట్లు రామచంద్రన్ ప్రకటిస్తున్న సమయంలో పన్నీర్ సెల్వం కూడా అక్కడే ఉన్నారు. అంతకుముందు, ఉదయపు నడక సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. వీరి మధ్య తమిళ రాజకీయ అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్డీయే నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. 2026లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో పన్నీర్క సెల్వం రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తారని రామచంద్రన్ తెలిపారు. పొత్తుల గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు సమీపించిన సమయంలో పొత్తుల గురించి మాట్లాడుతామని ఆయన తెలిపారు. సినీ నటుడు విజయ్ స్థాపించిన తమిళ వెట్రి కళగ (టీవీకే) పార్టీతో పన్నీరుసెల్వం కలిసే అవకాశాలు ఉన్నట్లు తమిళ మీడియాలో ప్రచారం సాగుతోంది. పొత్తుల గురించి విలేకరులు పన్నీరుసెల్వంను ప్రశ్నించగా, కాలమే సమాధానం చెబుతుందని ఆయన అన్నారు.

## ప్రపంచంలో అత్యధిక వలసదారులు భారత్ నుంచే

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఉన్న వలసదారుల్లో అత్యధికం భారతీయులే అని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. 2024 నాటికి వరల్డ్‌వైడ్‌గా 1.85 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నట్టు, ఇది ప్రపంచ వలసదారుల్లో 6 శాతం అని పేర్కొంది. ఇక, ప్రపంచవ్యాప్తంగా 30.4 కోట్ల మంది అంతర్జాతీయ వలసదారులు ఉన్నారని తెలిపింది. 2020లో ఈ సంఖ్య 27.5 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అంతర్జాతీయ వలసల్లో 1.85 కోట్ల మంది ప్రవాసులతో భారత్ అగ్రస్థానంలో ఉంటే.. ఆ తర్వాత చైనా (1.17 కోట్లు), మెక్సికో (1.16 కోట్లు), ఉక్రెయిన్ (98 లక్షలు), రష్యా (91 లక్షలు) ఉన్నాయి.

అత్యధిక భారతీయ డయాస్పోరా ఉన్న దేశాలు

ఒకప్పుడు సౌదీ అరేబియా, పాకిస్థాన్ దేశాలకే పరిమితమైన భారతీయ వలస సముదాయం ఇప్పుడు పశ్చిమ దేశాలకు బదిలీ అయింది. పశ్చిమాసియాలోని ఇండియన్ డయాస్పొరాను తీసుకుంటే యూఏఈలోని మొత్తం జనాభాలో 40 శాతం భారతీయ వలసదారులే ఉన్నారు. ఇక, అమెరికాలో ఇండో అమెరికన్లు రెండో అతిపెద్ద ఆసియన్ గ్రూప్‌గా ఉన్నారు. మొదటి స్థానంలో చైనీస్ అమెరికన్లు ఉన్నారు. యూఏఈలో 32.5 లక్షల మంది భారతీయులు ఉంటే.. అమెరికాలో 31.7లక్షలు, సౌదీ అరేబియాలో 19.5 లక్షలు, కెనడాలో 10.2 లక్షల మంది ఉన్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి డేటా ప్రకారం, పెద్ద సంఖ్యలో భారతీయ వలసదారులకు ఆతిథ్యం ఇస్తున్న ఇతర దేశాలలో ఆస్ట్రేలియా, కువైట్, ఒమన్, పాకిస్థాన్, ఖతార్, బహ్రెయిన్, మలేషియా, యూకే ఉన్నాయి.

## సిగాచీ పరిశ్రమ పేలుడు..
## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్: సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై కె. బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. సిగాచీ యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే పేలుడు సంభవించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో 54 మంది మృతి చెందగా, 28 మంది గాయపడ్డారని, మరో 8 మంది ఆచూకీ లభ్యం కావడం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. మృతుల ఆచూకీ లేని కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇప్పటివరకు చెల్లించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పేలుడుకు గల కారణాలను అన్వేషించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని కోరారు. భానూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసును సిట్ ద్వారా దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని పరిశ్రమలలో భద్రతా చర్యలు పటిష్ఠంగా ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు, మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికకు
## మూడు నెలల సమయం ఉంది... సిద్ధంకండి

మొదటి పేజి తరువాయి

సీజేఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు తీర్పు నిరూపించిందని కేటీఆర్ అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని చెప్పిన రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తారని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తాను చెప్పే మాటలకి, నీతినియమాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. దమ్ముంటే, నిజాయతీ ఉంటే అనర్హత వేటు విషయంలో 'పాంచ్ న్యాయ్' పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ అధికారాలను అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని ఇకపై అవహేళన చేయబోరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారిన పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున సుప్రీంకోర్టులో వాదించిన న్యాయ బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికైన పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా, కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాది మంది కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతిమంగా సత్యం, ధర్మం గెలిచాయని ఆయన పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చలో ఢిల్లీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీలోనే ఉండి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో భాగస్వాములు కావాలని పీసీసీ పిలుపునిచ్చింది.

త్వరలో కార్పొరేషన్ డైరెక్టర్లు, బోర్డు సభ్యుల ప్రకటన

పార్టీ సంస్థాగత నిర్మాణం, పాదయాత్ర, ఢిల్లీ టూర్, నామినేటెడ్ పదవులపై చర్చించేందుకు కాంగ్రెస్ కీలక నేతలు బుధవారం సమావేశమయ్యారు. సీఎం నివాసంలో గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ పాల్గొన్నారు. వీలైనంత త్వరగా పార్టీ కమిటీల ఏర్పాటుపై చర్చించారు. నామినేటెడ్ పదవుల కోసం జిల్లా ఇన్‌చార్జుల నుంచి వచ్చిన జాబితాలను మీనాక్షి, మహేశ్‌గౌడ్‌లు ముఖ్యమంత్రికి అందజేశారు. ఆయన వీటిని పరిశీలించి తుది జాబితాను ఖరారు చేస్తారని, వారం, పది రోజుల్లో కార్పొరేషన్ డైరెక్టర్లు, బోర్డు సభ్యులను అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. ఇక ఢిల్లీ వేదికగా ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బీసీ రిజర్వేషన్ల పోరాట ప్రణాళికను కూడా ఈ సమావేశంలో ఖరారు చేశారు. ఈ నెల ఐదో తేదీన పార్లమెంటు ఉభయసభల్లో ఈ అంశం చర్చకు వచ్చేలా వాయిదా తీర్మానం కోసం పార్టీ తరఫున పట్టు పట్టాలని, ఆరో తేదీన జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయాలని, ఏడో తేదీన రాష్ట్రపతిని కలవాలని నిర్ణయించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై
## సుప్రీం తీర్పు పట్ల స్పందించిన తెలంగాణ బీజేపీ చీఫ్

హైదరాబాద్: పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు తీర్పుపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును స్వాగతిస్తున్నామని, ఇది ఒక మంచి పరిణామమని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై కూడా రామచందర్ రావు స్పందించారు. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తుందో లేక జనాన్ని మోసం చేసే యాత్ర చేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటుందని ఆయన అన్నారు.

# సింగపూర్ పర్యటనతో 45వేల కోట్ల పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి



పెట్టుబడులు పెట్టాలని జూమ్‌కాల్ ద్వారా ఆర్సెల్లార్ మిత్తల్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నట్లు వెల్లడించారు. "2019-24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు. అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది. ఆ దేశ ప్రభుత్వం చెప్పే మాటలు వినకుండా గత ప్రభుత్వం ఒప్పందాలను రద్దు చేసింది. పారదర్శకతలో సింగపూర్ అగ్రస్థానంలో ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్ర వేశారు. అమర్‌రాజా, లులు సహా పలు కంపెనీలను జగన్ తరిమేశారు. కానీ, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, ఏపీకి చంద్రబాబు ఉన్నారు. ఐటీ పటంలో విశాఖను పెట్టాలని నిర్ణయించుకున్నాం.

హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం

ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా టీసీఎస్‌కు ఎకరా రూ.99పైసలకే భూమి కేటాయించాం. దీనిపై వైకాపా నేతలు కోర్టుకెళ్లారు. తక్కువ ధరకు భూముల్ని మేం హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం. ఉద్యోగాలు వస్తాయని రూ.99పైసలకే భూములు ఇస్తున్నాం. అందులో తప్పేంటి?వైకాపా తెచ్చిన పెట్టుబడులకంటే మా ప్రభుత్వం 14 నెలల్లో తెచ్చిన పెట్టుబడులే ఎక్కువ.

పెట్టుబడులు రాకుండా ఈ-మెయిల్ పంపించారు

ఏపీకి పెట్టుబడులు రాకుండా సింగపూర్ అధికారులకు మురళీ కృష్ణ అనే వ్యక్తి ఈ-మెయిల్ పంపించారు. రేపోమాపో ఏపీలో ప్రభుత్వం మారిపోతుందని అందులో పేర్కొన్నారు. మురళీకృష్ణకు వైకాపా నేతలతో సంబంధాలున్నాయి. పెట్టుబడుల కోసం తమిళనాడులో డీఎంకే, ఏఐడీఎంకే కలిసికట్టుగా పనిచేస్తాయి. ఏపీలో మాత్రం పెట్టుబడులు రాకుండా కంపెనీలకు వైకాపా లేఖ రాస్తుంది. ఇలా లేఖలు పంపితే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారు?ఇలా చేస్తే నష్టపోయేది తెలుగువారే"అని మంత్రి లోకేశ్ అన్నారు.

# ధన్‌ఖడ్ ఏమన్నారో అందరికీ తెలుసు.. 'సుప్రీం' తీర్పుపై తెలంగాణ స్పీకర్



హైదరాబాద్: ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారాయన. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. "సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీం కోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా" అని అన్నారాయన. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంచ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్నికైన ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. "సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు" అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# బాబు విషబీజాలు.. ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు

మొదటి పేజి తరువాయి



సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీడీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీడీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీడీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటున్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటికైనా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

# అమరావతి ఇన్ నేచర్ కాన్సెప్ట్‌తో రాజధాని నిర్మాణం

మొదటి పేజి తరువాయి



హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఔషధ మొక్కలు నాటటంతో పాటు రాజధాని ప్రాంతం అంతా జీవ వైవిధ్య ప్రాంతంగా మారాలని పేర్కొన్నారు. గ్రీన్ బెల్ట్ , బఫర్ జోన్లలో దేశీయ వృక్ష జాతులు ఉండేలా చూడాలని సూచించారు. అలాగే రివర్ ఫ్రంట్ ను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు.

బ్లూ, గ్రీన్, పుష్ప వికసిత రాజధాని

గ్రీన్, బ్లూ నగరంగా అమరావతిని తీర్చిదిద్దటంతో పాటు ఏడాది పొడవునా వివిధ కాలాల్లో వేర్వేరు జాతుల పుష్పాలు వికసించి ఆహ్లాద పరిచేలా మొక్కలు నాటాలని సీఎం పేర్కొన్నారు. ప్రజలు, పర్యాటకులు వాటి గురించి మాట్లాడుకునేలా ఈ పుష్పాలు సీజన్ల వారీగా వచ్చేలా ప్రణాళిక చేపట్టాలని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ ఫల, పుష్ప జాతులకు చెందిన మొక్కలు, చెట్లు ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఏడీసీ అధికారులకు సూచించారు. అమరావతిని సుందరంగా తీర్చిదిద్దేందుకు బెంగుళూరు నగరంతో పాటు సింగపూర్ సహా వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే ఔషధ మొక్కలు, అరుదైన, అంతరించి పోతున్న జాతుల మొక్కలు, వృక్షాలను కూడా సంరక్షిస్తున్న ప్రాంతంగా అమరావతి ఉండాలని సూచించారు. ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యోగాగురు బాబారామ్ దేవ్ నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏపీలో నర్సరీలు కలిగిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన కడియంను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకూ వివిధ ప్రాంతాల్లో ఉన్న దేశీయ వృక్ష జాతులను కూడా అమరావతిలో పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీన్ ప్రాంతం అంతా కాలుష్యాన్ని నియంత్రించటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. అమరావతి బ్యూటిఫికేషన్ ప్రణాళికలో స్థానికంగా ఉన్న యూనివర్సిటీలు, విద్యార్థుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. చారిత్రక నగరంగా అమరావతి సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడటంతో పాటు ఆధునికంగా పార్కులను తీర్చిదిద్దాలని అన్నారు.

సేదదీరేలా కృష్ణా రివర్ ఫ్రంట్

రాజధాని అమరావతి నగరంలోనూ అత్యంత నాణ్యమైన, అందరికీ అందుబాటులో గృహ నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్‌లోని బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలోనే రాజధాని నగరంలో గృహ నిర్మాణ ప్రాజెక్టుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చెట్లు, పార్కులు నిర్మించాలని స్పష్టం చేశారు. 250 ఎకరాల ప్రాంతంలో 10 వేల మంది నివసించేలా బిడదారి ఎస్టేట్ ను నిర్మించారన్నారు. అలాగే ప్రకృతిలో సేదదీరేలా వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దాలన్నారు. రాజధానిలో నిర్మించే వివిధ పార్కుల్లో వివిధ దేశాల పేర్లను పెట్టటంతో పాటు ఆయా దేశాల్లో పెరిగే పుష్ప జాతుల మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులకు ప్రకృతి పేర్లు కలిసొచ్చేలా పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు సహా కాలువల వ్యవస్థను కూడా అత్యంత సుందరంగా కనిపించేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. కృష్ణాతీరం ఇరువైపులా అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మార్చాలన్నారు. రహదారి మార్గాలకు ఇరువైపులా సైక్లింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. శాఖమూరు రిజర్వాయర్ ను 50 ఎకరాల ప్రాంతంలో సిద్ధం చేస్తున్నట్టు ఏడీసీ అధికారులు సీఎంకు వివరించారు. ఆ సరస్సు చుట్టూ గ్రీనింగ్ తో పాటు సేదతీరేందుకు వీలుగా చెట్లను నాటాలని సీఎం సూచించారు. రహదారుల వెంట వెళ్తున్న వారు కూడా ప్రకృతిని ఆస్వాదించేలా బ్యూటిఫికేషన్ జరగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరోవైపు కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న ఆరు దీవుల్ని కూడా సుందరంగా తీర్చిదిద్ది రివర్ ఫ్రంట్ లను ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. అయితే పర్యావరణానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉండవల్లి కొండ ఉన్న ప్రాంతం నగరంలో మధ్యన ఉంటుందని ఎక్కడి నుంచి చూసినా పూలతో అందమైన వనంలా కనిపించేలా మొక్కలు నాటాలని అన్నారు.

## అసెంబ్లీకి హాజరు పై జగన్ కీలక నిర్ణయం



మొదటి పేజి తరువాయి

కాగా, ఇటు వచ్చే నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. వచ్చే నెల 18 నుంచి ఏపి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే వారం జరిగే కేబినెట్ భేటీలో దీని పైన అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నారు. పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు.. తీసుకున్న నిర్ణయాల గురించి అసెంబ్లీ వేదికగా వివరించాలని ప్రభుత్వం భావిస్తోంది. అమరావతి రాజధాని పైన ప్రత్యేకంగా చర్చ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. కొన్ని కీలక బిల్లులను కూడా అసెంబ్లీ లో ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, 2024 ఎన్నికల్లో ఓడిన తరువాత వైసీపీ నేతలు సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. మాజీ సీఎం జగన్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం.. గవర్నర్ ప్రసంగాల సమయంలోనే సభకు హాజరయ్యారు. ఆ తరువాత ఏ చర్చలోనూ పాల్గొన లేదు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే డిమాండ్ తో జగన్ సభకు దూరంగా ఉంటున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మారుతున్న సమీకరణాలు.. వైసీపీ నేతల పైన కేసులు.. వరుస అరెస్టుల వేళ జగన్ తన నిర్ణయం మార్చుకున్నట్లు తెలుస్తోంది. జగన్ తన మీడియా సమావేశాల ద్వారా మాత్రమే తన వాయిస్ వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అసెంబ్లీకి వెళ్లి తన హయాంలో అవినీతి జరిగిందని నమోదవుతున్న కేసుల పైన సభలోనే మాట్లాడాలని జగన్ డిసైడ్ అయినట్లు సమాచారం. లిక్కర్ కేసు పైన చర్చకు డిమాండ్ చేయాలని జగన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే అంశం పైన పార్టీ ముఖ్య నేతలకు జగన్ సూచించారు. తన హయాంలో లిక్కర్ స్కాం జరగలేదని.. టీడీపీ హయాంలో చోటు చేసుకున్న పరిణామాలను సభ ద్వారా వివరించాలనేది జగన్ ప్లాన్ గా చెబుతున్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు.. పథకాల హామీలు గురించి నిలదీసేందుకు అసెంబ్లీ సమావేశాలకు హాజరవ్వాలని జగన్ భావిస్తున్నారని పార్టీ నేతల సమాచారం. అసెంబ్లీ సమావేశాల కు ఇప్పుడు జగన్ హాజరు కావాలనే అంశం పార్టీలో చర్చగా మారింది. దీంతో, జగన్ అసెంబ్లీకి హాజరైతే సమావేశాల్లో చోటు చేసుకునే పరిణామాల పైన ఆసక్తి నెలకొంది.

## పరామర్శల పేరుతో జగన్
## బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం



అమరావతి: వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలకు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే వైసీపీ సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. తగిన సమాచారం అందిస్తే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. మహిళల గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శించడం ఏంటని అనిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సాక్షి ఛానెల్‌లో ఫేక్ వీడియోలు ప్రసారం అవుతున్నాయని, బంగారుపాళ్యం పర్యటన వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని అనిత ఎద్దేవా చేశారు. పాత పర్యటనల వీడియోలను కూడా ప్రసారం చేస్తున్నారని, లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు సాక్షిలో చిత్రీకరిస్తున్నారని ఆమె అన్నారు. జగన్ పర్యటనలో తమ కానిస్టేబుల్‌కు చేయి విరిగిందని అనిత వెల్లడించారు. జగన్ ఏ పర్యటనకు వెళ్లినా ఏదో ఒక అవాంఛనీయ ఘటన జరుగుతుందని ఆమె విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి హెచ్చరించారు. ప్రజాసేవలో ఉన్న మహిళలపై వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి, చెల్లి గురించి గతంలో నీచాతినీచంగా మాట్లాడినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదని అనిత ప్రశ్నించారు. తల్లి, చెల్లిపై కోర్టులో విజయం సాధించినందుకు జగన్ సంబరపడుతున్నారని విమర్శించారు. గతంలో వైసీపీ సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు జగన్ తల్లి, చెల్లిపై అసభ్యకర పోస్టులు పెట్టినా, జగన్ మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు. మహిళలపై వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించేందుకు ఇప్పుడు నెల్లూరు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి జగన్ వెళ్లడాన్ని అనిత ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడం తెలిసిందే.

## భానోదయ కలంకారి వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్

### పసుపులేటి హరిప్రసాద్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్)బీ భానోదయ కలంకారి సంస్థ యొక్క 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ కొట్టేసాయి, జనసేన నాయకులు పలువురు నాయకులు



హరిప్రసాద్ కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ పసుపులేటి హరిప్రసాద్ గారు భానోదయ కలంకారి సంస్థ గత 15 సంవత్సరాలుగా హస్తకళల పరిరక్షణ, ప్రోత్సాహం మరియు కళాకారుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు. రాష్ట్రంలోని హస్తకళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా కళాకారులకు మరింత మద్దతు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకలో జనసేన పార్టీ నాయకులు పసుపులేటి నవీన్,మహేష్,గరికపాటి చంద్ర,ఈర్ల చిరంజీవి, కవిత,పేట చంద్ర,పేట చిరంజీవి, జనసేన నాయకులు,కార్యకర్తలు వీర మహిళలు, కళాకారులు, స్థానిక ప్రముఖులు మరియు సంస్థ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ఈ రోజు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పిడుగురాళ్ల లెనిన్ నగర్ జిల్లా పరిషత్ స్కూల్ లో జరిగిన కార్యక్రమం లో గౌరవనీయులు పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి గారు మరియు పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మరియు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమం ను జయప్రదం చేసినారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ మరియు స్కూల్ మాస్టర్ ఖాసీం పీరా గారు మరియు స్కూల్ సిబ్బంది కలసి పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ కి రెండవ సారి ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ. కమదన. కుమారస్వామి ని సన్మానం చేసి అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ తరుపున స్కూల్ సిబ్బంది కి కుమారస్వామి గారు అభినందనలు తెలిపినారు కార్యక్రమం ని జయప్రదం చేసిన స్కూల్ వారికి అభినందనలు తెలిపినారు.

## అన్నదాత సుఖీభవ కింద జిల్లాలో 2.07 లక్షల మంది రైతులకు లబ్ది: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల రిపోర్టర్ మోహన్ శుభోదయం న్యూస్ ): ప్రభుత్వం ఆగస్టు 2,వ తేదీన అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి సచివాలయం నుంచి అన్నదాత సుఖీభవ పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీసి లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 2వ తేదీ అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి సంబంధించి నంద్యాల జిల్లాలో 2.07 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతలో 5వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద 2వేలు, మొత్తం కలిపి ఒక్కొక్క రైతుకు 7000 రూపాయలు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు.

## తుమ్మల బాపయ్య విద్యార్థులకు రోల్ మోడల్ : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : తనతోపాటు ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి ఉన్నతికి కారణమైన రిటైర్డ్ లెక్చరర్ తుమ్మల బాపయ్య విద్యార్థులకు రోల్ మోడల్ అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. తుమ్మల బాపయ్య సంస్మరణ కార్యక్రమం విజయవాడలోని ఫన్ టైం క్లబ్ లో గురువారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ తుమ్మల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రసాయనశాస్త్రాన్ని చాలా చక్కగా అర్థమయ్యే రీతిలో బోధించేవారు అని గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల సందేహాలను విడమర్చి చెప్పే వారని ఆయన బోధన వల్ల విద్యార్థులకు రసాయన శాస్త్రం అంటే ఆసక్తి కలిగేదని చెప్పారు. తుమ్మల లేరన్న నిజాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందని పేర్కొన్న ఆయన బాపయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి...

### శుభాకాంక్షలు తెలియజేసిన లేపాక్షి బిజెపి నాయకులు



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) : నూతనంగా భారతీయ జనతా పార్టీ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్ష పదవి పగ్గాలు చెప్పటిన శ్రీ పి.వి.యన్ మాధవ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన లేపాక్షి బీజేపీ నాయకులు సీనియర్ నాయకులు నాగార్జున రెడ్డి మాజీ మండల అధ్యక్షులు బధ్రి మండల ఉపాధ్యక్షులు అరవింద్ మాజీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దత్తు రెడ్డి చోళ సముద్రం చెరువు ప్రెసిడెంట్ నాగేంద్రబాబు మండల ఉపాధ్యక్షులు గోపాల్, కోడిపల్లి పంచాయితీ కన్వీనర్ నాగరాజు సీనియర్ నాయకులు నాగార్జున రెడ్డి రవిశంకర్, సీనప్ప, గంగప్ప కార్యకర్తలు ఉత్సాహంతో బయలుదేరారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్

నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, జులై 31 (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని బసవన్న కట్ట వద్ద నేడు ఉదయం 9గంటలకు నిర్వహించు సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్ గురువారం పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరైన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అధికారులు ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఉపాధ్యాయ వృత్తిలో మహబూబ్ ముంతాజ్ ఆదర్శనీయం పదవి విరమణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి మండలం ఏరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పని చేయుచున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ గారి సతీమణి మహబూబ్ ముంతాజ్ ఉద్యోగ విరమణ మహోత్సవ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గారు పాల్గొన్నారు. గురువారం కనిగిరి పట్నంలో యం. బి .ఆర్ ఫంక్షన్ హాల్




లో జరిగిన పదవి విరమణ మహోత్సవ వేడుకలో కదిరి బాబురావు మాట్లాడుతూ ఉద్యోగ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకువచ్చిన ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ ముంతాజ్ వృత్తి జీవితం పలువురికి ఆదర్శంగా నిలిచినట్లు మహబూబ్ ముంతాజ్ సేవలను కొనియాడారు. శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ , మహబూబ్ ముంతాజ్ దంపతులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## రికార్డులు పరిశీలించి న్యాయం చేయండి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో ప్రభుత్వ భూములపై వివాదాలు చెలరేగాయి. సర్వే నంబరు 110లో ప్రభుత్వం అప్పట్లో పంపిణీ చేసిన భూములకు సంబంధించి తమకు పూర్తి ఆధికారాలు ఉన్నాయని, ఆయా రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. గ్రామస్తులైన తిరువీధి విజయలక్ష్మి, దారపనేని తిరుపతమ్మలుకు 1987లో కనిగిరి అసైన్మెంట్ కమిటీ మా పేర్లపై భూములు మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్కరికి ఐదు ఎకరాల చొప్పున పథకం కింద పంపిణీ జరిగింది. ఇందుకు సంబంధించి వన్ బి, అడంగల్, 1ఎ, డీకే రిజిస్టరు, మాన్యువల్ అడంగల్, డిజిటల్ అడంగల్ వంటి ప్రభుత్వ పత్రాలలో మాకు సంబంధించిన వివరాలన్నీ స్పష్టంగా ఉన్నాయి. కానీ మా కుటుంబ యజమానులు మరణించిన తరువాత కొంతమంది వ్యక్తులు భూమిపై ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మేమే దుక్కులు దున్ని సాగు చేశాం. భూమి మనదేనని చెబుతూ మేము సాక్ష్యాధారాలతో ఉన్నా కూడా, కొందరు వ్యక్తిగత కక్షలతో సమస్యలు సృష్టిస్తున్నారు. ప్రభుత్వమే మంజూరు చేసిన భూములకు ఇప్పుడు మాకు సమస్యలు ఎదురవుతుండడం బాధాకరం అని వారు వాపోయారు. ఈ విషయంపై తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు స్పందిస్తూ సంబంధిత ప్రభుత్వ పత్రాలను పూర్తిగా పరిశీలించి ఎవరి హక్కు వారికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటాం అని భరోసా ఇచ్చారు.

## వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో ప్రభుత్వ ఆంక్షలపై ఇంచార్జి దద్దాల మండిపాటు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): వైయస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల వద్దకు వెళ్తున్నాడంటే ప్రభుత్వం భయపడిపోతోందని,వైఎస్ జగన్ ఎక్కడ పర్యటనకు వస్తున్నారన్నా జనం రాకుండా అడ్డుకోవడం సిగ్గుచేటని, నెల్లూరు పర్యటన సమయంలో గ్రామాల చుట్టూ జేసీబీలతో గుంతలు తీయడం,కంచెలు వేయడం, వేలాది మందికి నోటీసులు ఇవ్వడం ఏంటని,ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని కూటమి ప్రభుత్వంపై కనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటలను అడ్డుకోవడం ఎవరి తరం కాదని దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న అతి కొద్ది మంది నాయకుల్లో వైఎస్ జగన్ ఒకరని ఆయన కొనియాడారు. జనం నుంచి జగన్‌ను ఎవరూ వేరుచేయలేరని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకిరణాలను ఎలా అయితే అడ్డగించలేరో ఇది కూడా అంతేనని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు రాబోయే రోజుల్లో తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు..వైసీపీని రాజకీయంగా లేకుండా చేయాలన్న కుట్రలతోనే అక్రమ అరెస్టులు చేస్తున్నారని, ఇప్పటికే ఎమ్మెల్యేలు, మంత్రులుగా పనిచేసిన వారిని అరెస్ట్ చేశారన్నారు. అక్రమ కేసులు, అరెస్టులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నడూ భయపడరని తెలిపారు. నెల్లూరుకు వైఎస్ జగన్ వెళ్తున్న సమయంలో ప్రభుత్వం తీరును చూసి దేశమంతా విస్మయం చెందతోందని, వైఎస్ జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేమని 11 మంది ఎమ్మెల్యేలే ఉన్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. మరి పులివెందుల ఎమ్మెల్యే బయటకు వస్తే ఎందుకంత భయపడుతున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక.. అవినీతిలో కూరుకుపోయి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని,పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పరిపాలన కూడా చేసుకోలేని పరిస్థితికి ప్రజలే తెస్తారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అన్యాయం జరిగితే ప్రత్యేక యాప్ తీసుకొస్తున్నామని అందరి చిట్టా అందులో పెడతామని అన్నీ కౌంట్ అవుతాయని,అధికార పార్టీ నేతలు చేస్తున్న అన్యాయాలు మర్చిపోకుండా ఎప్పటికప్పుడు యాప్‌లో భద్రపరుస్తామని తెలిపారు. అధికార మార్పిడి జరిగాక ఎలాంటి శిక్షలు వేయాలో ప్రజాస్వామ్యబద్ధంగానే వేస్తామని ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పట్టె బోయిన వారి వివాహా వేడుకలో పాల్గొన్న కనిగిరి ఇంచార్జి డా!! దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం, బొట్లగూడూరులోని పట్టెబోయిన నాగేశ్వర రావు - అనంతమ్మ ల కుమార్తె చి! ల! సౌ! నాగలక్ష్మి వివాహా వేడుక లో పాల్గొనీ వధువు నీ ఆశ్వీరదించిన కనిగిరి వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి డా! దద్దాల నారాయణ యాదవ్ గారు. ఈ కార్యక్రమంలో చప్పిడి సుబ్బయ్య,గంగసాని హుస్సేన్ రెడ్డి ,, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ చాంద్బాషా (బుజ్జి) ,ఆవుల భాస్కర్ రెడ్డి , గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి , శ్రీరామ శ్రీనివాసులు బారా షరీఫ్, జొన్నలగడ్డ గోవిందయ్య , అంబటి కొండారెడ్డి, చల్లా నారాయణ తుపాకుల ఆంజనేయ రెడ్డి, మితికేల బాలకృష్ణ , దాసరి శ్రీను, ఆవుల రామకృష్ణ బాలేబోయిన కోటేశ్వరరావు. కుత్తరి రమణ, ఈర్ల శ్రీను. మోటు.తదితర నాయకులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని



పామూరు మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం దూబగుంట్ల గ్రామంలో చింతలపూడి లక్ష్మమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పామూరు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో గట్ల విజయభాస్కర్ రెడ్డి జొన్నలగడ్డ గోవిందయ్య శ్రీరామ్ శ్రీనివాసులు ఆంజనేయులు మస్తాన్ రెడ్డి బాలకృష్ణ కొండారెడ్డి మాల్యాద్రి చంద్రయ్యా దేవయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈదల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వారి వెంకటేశ్వర్లు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం సుబ్బక్క పల్లి గ్రామంలో ఈదల వారి వివాహం వేడుకల్లో పాల్గొని వధువును ఆశీర్వదించి అక్షంతులు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీను, ఈదల తిరుపతయ్య, ధనంకుల వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం కంకణాలపల్లి గ్రామాలలో
# స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం




త్రిపురాంతకం మండల రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్ ): త్రిపురాంతకం మండలంలో రాజుపాలెం, కంకనలపల్లి గ్రామములలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమములో భాగంగా కేంద్ర బృందం వారు, భాస్కర్.కె. వెంకటేష్ పర్యటించుట జరిగినది .ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుధ్యం మరియు మురుగు నీటి నిర్వహణ నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త సక్రమ నిర్వహణ, ఎస్. డబ్ల్యూ. పి. సి షెడ్డు సందర్శించి కంపోస్ట్ తయారీ గురించి ,మరుగుదొడ్ల వినియోగము గురించి విచారణ చేసి కుటుంబముల వారితో విచారణ చేయుట జరిగినది. అంగన్వాడి సెంటర్లు లో మరుగుడోడ్లు , పాఠశాలలో మరుగుదొడ్లు వినియోగము , పారిశుధ్య నిర్వహణ, ప్రార్ధన మందిరముల వద్ద పారిశుధ్య పరిస్థితుల గురించి సర్వే నిర్వహించి ఆయా గ్రామపంచాయతీకి ర్యాంక్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో మురళి ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ శ్రీకాంత్ , ఎస్బిఎం కన్సల్టెంట్ ఖాజావలీ , రవీంద్రబాబు ,పంచాయతీ కార్యదర్శులు , ఇంజినీరింగ్ సహాయకులు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కంబాలపల్లి వారి పెళ్లి వేడుకలో పాల్గొన్న శ్రీ కె.పి కొండారెడ్డి



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు దోర్నాల మండలం ఐనముక్కల గ్రామం వైఎస్ఆర్సిపి నాయకుడు కంబాలపల్లి యల్లారెడ్డి కుమారుడు



రామవెంగలరెడ్డి వివాహ వేడుక లో పాల్గొన్న మార్కాపురం మాజి ఎమ్మెల్యే పశ్చిమ ప్రకాశం పెద్దాయన కేపీ కొండారెడ్డి గారు మరియు దోర్నాల మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి అలాగే వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# కామ్రేడ్ పూనెం లింగన్న స్ఫూర్తితో భూమి పోరాటాలను నిర్మించాలి



కొనిజర్ల జులై 31 రిపోర్టర్-నవీన్ (శుభోదయం న్యూస్): ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి ఎస్.కె ఖాసిం ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈరోజు రొంటేగంగయ్య అధ్యక్షతన కొణిజర్లలో లింగన్న ఆరో వర్ధంతి సభలో మాట్లాడారు నాడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోడు సాగుదారుల పైన హరితహారం పేరుతో పోడు సాగుదారులు వేసిన పత్తి ఇతర పంటలను పీకి వేస్తున్నదని కొణిజర్లమండలం ఎల్లన్న నగర్ కారేపల్లిమండలం ఎర్రబోడు మాణిక్యారం గ్రామాల్లో ఫారెస్ట్ వాళ్ళ దౌర్జన్యాలు రోజుకు పెరుగుతున్నాయని పేర్కొన్నారు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ లింగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత నివారించాలని ముఖ్యంగా రైతులకు అవసరమయ్యే ఎరువులను తక్షణమే అందించాలని రైతులకు ఎరువులను అందించడంలో,ఎరువుల ధరలను తగ్గించడంలో ప్రభుత్వం విఫలం అయిందని పేర్కొన్నారు గుండాల మండలం రోల్లగడ్డ అడవుల్లో కామ్రేడ్ లింగన్న ఆనాటి ప్రభుత్వం అత్యంత కిరాతకంగా చుట్టుముట్టి పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరిట కాల్చి చంపారని అన్నారు. లింగన్న ఉసురు తగిలి ఆనాటి ప్రభుత్వం కూలిపోయిందని లింగన్న భూమి. కూడు, గూడు, నీడ లేని పేదలని ఐక్యం చేసి, భూమి లేని పేదలకు పోడు భూమి పోరాటాలు చేశాడని, ఆ క్రమంలోనే దోపిడిదారులు పెట్టుబడిదారులపై పోరాటం చేశాడని ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించాడని, చంద్ర పుల్లారెడ్డి వారసత్వంతో ఆయన పోరాటం చేశాడని అన్నారు. లింగన్నను పట్టుకొని పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ చిత్రహింసల గురిచేసి కాల్చి చంపారని అన్నారు. అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను కామ్రేడ్ లింగన్న ప్రతిఘటించాడని హరితహారం పేరుతో పేదలు సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటున్న ఆనాటి. బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాడని అందుకే కామ్రేడ్ లింగన్న పై నాటి కెసిఆర్ ప్రభుత్వం కక్షగట్టి బూటకపు ఎన్కౌంటర్ పేరిట హత్య చేసిందని పేర్కొన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చి దేశ సంపదను లూటీ చేస్తుందని 3200 ఎకరాల అడవిని ఆదానికి కట్టబెట్టడం కోసం ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలను, నక్సలైట్లను అత్యంత క్రూరంగా హత్యలు చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ పరం చేశారని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ, పేద ప్రజలపై నిత్యవసర ధరలు పెంచి పన్నుల భారం వేస్తుందని తెలిపారు. ఈ విధానాలపై లింగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజల ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వైరాసబ్ డివిజన్ నాయకులు భానోత్ కిషన్, పటాన్ ఖాసింఖాన్, చల్లా ఉపేందర్,ఆంగోత్ భాష, ఇస్లావత్ కృష్ణ,బంటు లచ్చన్న,తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్ డిప్యూటీ తహసిల్దార్ గా విజయ్ కుమార్.



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలకేంద్రానికి ఇటీవల బదిలీ పై వచ్చిన డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్. ఈ సందర్భంగా బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి వైస్ చైర్మన్ యామ రాములు,మాజీ ఎంపీపీ రఘు,నాయకులు ఆవారి గంగారం,శశికాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్ 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు : (శుభోదయం న్యూస్) : నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీకి చెందిన బిక్షపతి గత కొంతకాలంగా అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిక్షపతి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి అందజేశారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





పటాన్చెరు : (శుభోదయం న్యూస్) : పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు అమరేందర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ రోజే ఉద్యోగులకు ప్రయోజనాలను అందజేయడానికి చర్యలు తీసుకున్న అదనపు కలెక్టర్

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)

### రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): పదవీ విరమణ ప్రయోజనాలను ఉద్యోగి ఆఖరి పని దినం రోజే అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా పని చేసి పదవీ విరమణ పొందిన ఆవునూరి మల్లయ్య , రేణి కుంట్ల పోచయ్య , కుమ్మరి రాయ పోషమ్మ లకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శాలువా కప్పి , పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు . ఈ సంధర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ తరువాత ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఇ ఎల్ ప్రయోజనం ప్రొసీడింగ్స్ ఈ రోజే వారికి అందిస్తున్నట్లు




తెలిపారు. ఇక ముందు పదవీ విరమణ పొందేవారికి అదే రోజు గ్రాట్యుటీతో పాటు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కూడా అందజేస్తామని అన్నారు. సుదీర్ఘ కాలం నిర్వహించిన విధులకు ఒక్క సారిగా దూరం కావడం బాధగా ఉన్నప్పటికీ సర్దుకొని ఇతర వ్యాపకాల్లో నిమగ్నం కావాలని అన్నారు. ఇంతకాలం కుటుంబం కోసం శ్రమించిన వారిని కుటుంబ సభ్యులు గౌరవంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఎ సి పి శ్రీహరి , డి ఇ జమీల్ , ఎ ఇ మీర్ , ఆర్ ఓ, ఆంజనేయులు , అకౌంట్స్ ఆఫీసర్ రాజు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ శంకర్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , అకౌంటెంట్ లు రాజ్ కుమార్ , రవి తేజ , మునిసిపల్ సిబ్బంది శ్రీ పాల్ , సాగర్ , శంకర్ స్వామి , శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు కార్యక్రమం అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురినీ కార్యాలయానికి చెందిన వేర్వేరు కార్లలో సగౌరవంగా ఇంటికి సాగనంపుతూ కార్యాలయ సిబ్బంది ఘనం గా వీడ్కోలు పలికారు.

## భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ జిపి, పి. సుధాకర్ ను సన్మానించిన మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య..



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) రేగొండ మండల కేంద్రనికి చెందిన బొట్ల సుధాకర్ ను భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ (జిపి)గా ఇటీవల నియామకం అయ్యారు రేగొండ మండల కేంద్రానికి చెందిన బోట్ల, సుధాకర్ జిల్లా కోర్టు కు ప్రభుత్వ( జీపీ) గా నియమం కావడంతో వారి నివాసంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి అభినందించారు. సుధాకర్ నీ శాలవతో సన్మానించారు వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి చదివి ఇంత పెద్ద సాయికి రావడం సంతోషకరమన్నారు పరకల, కోర్టులో అనేక క్రిమినల్, సివిల్ కేసులలో ప్రవీణ్యం పొంది జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా పదవిగా బాధ్యతలు రావడం సంతోషకరమన్నారు జిల్లా కోర్టులో నియామకం పట్ల మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు పొంగోటి బ్రహ్మం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సన్మానించారు అభినందించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మెడికవర్ వరంగల్ హాస్పిటల్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం...



కొత్తపల్లి గోరి, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్)కొత్తపల్లి గోరి నూతన మండల కేంద్రంలో మెడికవర్ వరంగల్ మరియు లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఉచిత మెగా గుండె బీపీ షుగర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది ఇట్టి ఇట్టి వైద్య శిబిరానికి గోరి కొత్తపల్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా గుండె మరియు కంటి పరీక్షలు చేపించుకున్నారు ఎలాంటి గుండెకు సంబంధించిన వ్యాధులకు వరంగల్ మెడికల్ హాస్పిటల్ వారు ఉచితముగా వైద్య సేవలు అందిస్తామని చెప్పినారు అలాగే కంటిలో పొరలు శుక్లములు వచ్చినవారికి లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపిస్తారని లైన్స్ క్లబ్ అధ్యక్షులు గుంటూజు వెంకన్నఆప్తమి,తెలియపరిచినారు ఇట్టి ఉచిత ఆరోగ్య శిబిరానికి ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ దివ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు %ాఅశీఅ%. వెంకన్న ఆప్తాలమిక్ ,ప్రధానోపాధ్యాయులు గ్రామీణ వైద్యుల సంగం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ, స్థానిక గ్రామీణ వైద్యులు శ్యామ్. చంద్రమౌళి. మెడికవర్ డాక్టర్ల బృందం.. ప్రజ్వల్ సంస్థ వారు కొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామం కమిటీ అధ్యక్షులు పుట్ట రవి ఓ బి సి సెల్ మండల కొత్తపెల్లి రేగొండ ఉమ్మడి అధ్యక్షుడు పొనుగోటి వీరబ్రహ్మం పాల్గొన్నారు

# బీర్కూర్ ఐకెపి ఏ.పి.ఎం గా శిరీష బాధ్యతలు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలానికి ఏ.పీ.ఎం గా బదిలీ పై బాధ్యతలు స్వీకరించిన శిరీష. బీర్కూర్ లో గత 10 సంవత్సరాల నుండి ఎ.పి.ఎం గా విధులు నిర్వహించిన గంగాధర్ మోస్రా కు బదిలీ పై వెళ్లారు.

# ఐఐటీ పేద విద్యార్థులకు కత్రం విద్య చేయూత ద్వారా ఆర్థిక సహాయం



అనంతగిరి : జూలై 31 శుభోదయం న్యూస్: కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో కత్రం విద్యా చేయూత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.దీనిలో భాగంగా కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడ్డి తన ట్రస్టు ద్వారా అదే గ్రామానికి చెందిన నెమ్మాది శ్రావ్య



గురుకుల లో చదువుకుంటూ ఐఐటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కేరళ రాష్ట్రంలో సీటు పొందారు కాగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్థిక స్తోమతతో చదువు భారంగా మారడంతో విషయాన్ని తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విద్యార్థినికి ఐఐటి పూర్తయ్యే వరకు బాధ్యతను తము తీసుకొని విద్యార్థిని తల్లిదండ్రులకు మొదటి సెమిస్టర్ కు రూ.45వేలు చెక్కును అందజేశారు.అదేవిధంగా మోతే గ్రామానికి చెందిన భాను సంజీవ్ ఎన్ఐటిలో బీటెక్ ఈసీఈ 4వ సంవత్సరం చదువుతుండగా ఫీజు కట్టేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కత్రం విద్య చేయుత ద్వారా రెండు సెమిస్టర్స్ కి సంబంధించి రూ.90వేలు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కత్తరం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, కిష్టాపురం,మొగలాయి కోట గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు ఘనంగా సన్మానం



అనంతగిరి: జూలై 31 (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలో ఏపీఎంగా 7 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై తిరుమలగిరి మండలం వెళ్తున్న క్రమంలో ఏపీఎం లక్ష్మికి మండల సమైక్య సిబ్బంది కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో తన అనుభూతిని అధికారులు,ఉద్యోగులతో పంచుకున్నారు.లక్ష్మి విధులు పట్ల నిబద్ధత చేసిన సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్,మండల సమైక్య ఒబిలు నాగలక్ష్మి,కవిత,సిసిలు యేసు,లక్ష్మి,వివోలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై -31: హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ – అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ – అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

## రాష్ట్రపతి భవన్ ని సందర్శించిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై -31: పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు హైదరాబాద్ లోని చారిత్రాత్మకమైన రాష్ట్రపతి భవన్ ను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతి భవన్ చరిత్ర, నిర్మాణ శైలి, ఇందులో ఉన్న ముఖ్యమైన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. అక్కడి గైడ్‌ల సహాయంతో వారికి ప్రాంగణంలోని ప్రధాన హాల్స్, సమావేశ మందిరాలు మరియు రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలపై పూర్తి అవగాహన కలుగజేయబడింది. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి అధికారిక నివాసాల్లో ఒకటైన ఈ భవన సముదాయం విద్యార్థుల్లో జాతీయ గౌరవాన్ని, ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ఈ సందర్శన విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకమైన అనుభూతిని కలిగించిందని తెలిపారు. విద్యార్థుల్లో జాతీయతాభావన, చరిత్ర పట్ల గౌరవం, ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్రయాణాలు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్శన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన అధికారులకు, రాష్ట్రపతి భవన్ సిబ్బందికి గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్శనలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, దీపిక, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బోట్ల సుధాకర్ జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా (జి.పి ) గా నియమితులైన సందర్భంగా సన్మానించిన అంబేద్కర్ విగ్రహ కమిటీ చైర్మన్ కోలేపాక బిక్షపతి...



రేగొండ. మండల రిపోర్టర్ మంతన సురేష్,(శుభోదయం న్యూస్) రేగొండ మండల కేంద్రంలో స్వగృహంలో సుధాకర్ ని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి చదివి ఈరోజు ఈ స్థాయికి చేరుకున్నారంటే చాలా సంతోషకరమైన విషయమని ఈనాటి యువతకు మార్గదర్శకులని దళిత జాతి గర్వపడే విధంగా ఉన్నతమైన స్థాయికి చేరుకున్నాడని ఇలాంటి బాధ్యతలు మరెన్నో చేయాలని పరకాల కోర్టులో అనేక క్రిమినల్ సివిల్ కేసులలో ప్రావీణ్యం పొంది ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా పదవి బాధ్యతలు రావడం వలన గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు అదేవిధంగా (జి.పి)కావడానికి సహకరించిన భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరవ గండ్ర సత్యనారాయణ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరచడం జరిగింది అదేవిధంగా ఇందుకు సహకరించిన న్యాయవాదులుకు కూడ ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పడం జరిగింది కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మైస వీరస్వామి %వీ౯ూ% రాష్ట్ర నాయకులు మైస రమేష్, గడ్డం సుధాకర్,మైస బాబు,%ఔూజూ% వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హింగే మహేందర్ జి రేగొండ టిఆర్ఎస్ నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, టిఆర్ఎస్ యూత్ నాయకులు మైస సుమన్, గజ్జెల రామకృష్ణ, మైస విరజ్, మైస రాజశేఖర్, మైస విజయ్, మైస పృద్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.....

## పోలీస్ స్టేషన్ లో అన్ని విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

### అడిషనల్ డీజిపి అబిలాష్ బిస్త్



రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): పెద్దపల్లి డీసీపీ కార్యాలయం లో రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి లోని డీసీపీ, ఏసీపీ, ఎస్ హెచ్ ఓ మరియు మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది తో సమావేశం నిమిత్తం గురువారం రోజున పెద్దపల్లి డీసీపీ కార్యాలయం చేరుకున్న గౌరవ శ్రీ అబిలాష్ బిస్త్, ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్, హైదరాబాద్, తెలంగాణ పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ మర్యాదపూర్వకంగా మొక్కను అందచేసి స్వాగతం పలకగా అనంతరం ఏ ఆర్ సాయిదా దళ సిబ్బంది గౌరవ వందనం అందించడం జరిగింది. అనంతరం మేడమ్ డీసీపీ/ఏసీపీ/ఎస్ ఎచ్ ఓ మరియు మహిళా పోలీసు సిబ్బందితో డ్యూటీ లు , పోస్టింగ్‌లు, సెలవులు, పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీ ల గురించి, పని



చేయు ప్రదేశం లో సమస్యలు, కుటుంబ తరుపున ఏవైనా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మహిళా సిబ్బంది, మెన్ తో సమానం గా పిటిషన్ ఎంక్వయిరీ, బ్లూ క్లోట్స్, పెట్రోలింగ్ డ్యూటీ, నైట్ డ్యూటీ, కోర్ట్ డ్యూటీ, పోలీస్ స్టేషన్ డ్యూటీ లతో పాటు బయట డ్యూటీ లు చేయడానికి దైర్యం గా సిద్ధం గా ఉన్నాడాలన్నారు. పోలీస్ స్టేషన్ లో స్కూటీ లు ఏర్పాటు చేయాలి, మహిళా సిబ్బంది కి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## మల్లేష్ ది ముమ్మాటికి కుల దురహంకార హత్యే హంతకులపై పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి





ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై -31: జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిసాన్రావుపేటకు చెందిన సల్లూరి మల్లేష్ ది ముమ్మాటికి కుల దురహంకార హత్యేనని నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య, తెలంగాణ రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, టిపి జేఏసీ రాష్ట్ర నాయకులు పోన్నం రాయమల్లు, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ లు ఆరోపించారు. ఈ మేరకు వారు గురువారం సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో వెల్గటూరు మండలం కిషన్రావు పేటలో జులై 17 న హత్యకు గురైన సల్లూరి మల్లేష్ కుటుంబ పరామర్శకు వెళ్లారు. ఈ ఘటనపై స్థానికుల ద్వారా ఆరాతీశారు. మృతుడు సల్లూరి మల్లేష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అన్ని విధాల అండగా ఉంటామని భరోసానింపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల దురహంకార ఘటనలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, మంథని మధుకర్, నల్గొండ ప్రణయ్ , మొన్న బంటి ఇప్పుడు సల్లూరి మల్లేష్ వి కులదురహంకార హత్యలని వారు పేర్కొన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్ రావుపేట గ్రామంలో నేతకాని దళిత కుటుంబానికి చెందిన సల్లూరి మల్లేష్ (వయసు 26) అనే యువకుడు ప్రేమించిన యువతిని కలవడానికి వచ్చిన సందర్భంలో, ఆ యువతికి చెందిన తండ్రి, బాబాయిలు కత్తులతో దాడి చేసి మల్లేషన్ను హత్య చేయడం హేయమైన చర్య అని అన్నారు. మల్లేష్ తక్కువ కులానికి చెందినవాడు అన్నదే ఈ హత్యకు ప్రధాన కారణమని చెప్పారు. ఇది పూర్తిగా కులదురహంకార హత్య అని అన్నారు.మనసుల్లో సమానత్వం రావాలంటే కులాంతర మతాంతర వివాహాలు చేసుకోవాలని రాజ్యాంగం చెబుతుంటే 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా కులమంటూ, మతమంటూ ప్రతిరోజు హత్యలు అత్యాచారాలు , మానభంగాలు పరువుహత్యలు జరుగుతూ ఉండడం బాధాకరమన్నారు. సల్లూరి మల్లేష్ కేసును పోలీసులు, అధికార రాజకీయ పార్టీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మృతుడు మల్లేష్ పై లేనిపోని ఆబాండాలతో రౌడీ శీటర్ ఓపెన్ చేయడం దారుణం అన్నారు. ప్రస్తుత డీఎస్పీని మల్లేష్ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని వెంటనే డి.ఎస్.పి మార్చి అతని స్థానంలో ఎస్పీ ర్యాంకులో ఉన్న అధికారితో న్యాయ విచారణ చేపట్టాలన్నారు. మల్లేష్ హత్యలో నలుగురు పాత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని, మల్లేష్ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కులం, మతం, ప్రాంతం అనే అడ్డంకులు ప్రేమ, వివాహాల్లో ఉండకూడదని, రాజ్యాంగం అందించిన హక్కులకు భంగం కలిగించకూడదని అన్నారు. ప్రజాస్వామిక భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ మల్లేష్ హత్యను ఖండించాలనిపిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి చేసిన"కులాంతర వివాహిత రక్షణ చట్టం" వాగ్దానం ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై ఆ చట్టాన్ని తీసుకురావాలని, కులాల పేరుతో జరుగుతున్న హత్యలను తక్షణమే ఆపాలన్నారు. ఇకపై రాష్ట్రంలో ఈ తరహా హత్యలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల మల్లేష్ కుటుంబానికి ప్రజా సంఘాలు అండగా ఉండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం విశ్వనాథ్, దూట రాజు, బండారి శివశంకర్ గూడూరు లవన్ కుమార్, నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులు గోగు దేవేందర్ తాళ్లపెల్లి సత్తన్న, వెంకటేష్, సిద్ధార్థ, సత్యనారాయణ, లక్ష్మణ్, దర్శనాల విజయ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లికుదురు మండలంలో బీసీ పొలిటికల జేఏసీ ఉద్యమం ఉధృతం : వరిపల్లి అనిల్ కుమార్



హైదరాబాద్ (ఘట్‌కేసర్) శుభోదయం న్యూస్ : జేబీ కన్వెన్షన్ హాల్‌లో బీసీ ఉద్యమ రథసారధి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి ఆధ్వర్యంలో, మరియు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ శ్రీ హరిశంకర్ గౌడ్ గారి అధ్యక్షతన బీసీ రాజ్యాధికార సాధన బహిరంగ సభ గురువారం ఘనంగా విజయవంతం జరిగింది.ఈ సదస్సులో నెల్లికుదురు మండలానికి చెందిన బీసీ యువ నాయకులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ, ప్రతి మండలంలో బీసీ ఉద్యమం వేగంగా విస్తరిస్తోంది అని నెల్లికుదురు మండలంలో ఇప్పటికే బీసీ పొలిటికల్ జేఏసీ కమిటీ ఏర్పాటు చేశాం మరియు త్వరలో ప్రతి గ్రామంలో బలమైన కమిటీలను నిర్మించి బీసీ హక్కుల కోసం ఉద్యమాన్ని ఊపందిస్తాం అని తెలిపారు"అలాగే, త్వరలో నెల్లికుదురు మండలంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు ఆధ్వర్యంలో , బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ హరిశంకర్ గారి అధ్యక్షనతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు తుది ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండలం నుండి శరత్ కుమార్, గున్నల వినయ్ గౌడ్, చిట్యాల బాలరాజ్, కనుగుల సురేష్, ఎర్రోళ్ల ప్రకాష్, నాలాపురాజు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) జూలై 31: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అల్లాడి రేణుక స్థలంలో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేమే యాదగిరి ఆధ్వర్యంలో గురువారం నాడు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు చేపట్టి ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందే దిశగా సద్వినియోగం చేసుకోవాలని ఇలాంటి అవకాశం మరో మారు రాదన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సొంతింటి కల సకారం చేసుకోవడం చాలా అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అరవ వార్డు ఆఫీసర్ శంకర్,మున్సిపల్ అధికారులు రవీందర్,సైదయ్య శివరాజ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బీర ఆంజనేయులు,మంగలి పవన్, అల్లాడి నారాయణ, మాసుల రాములు లబ్ధిదారులు అల్లాడి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు, పెన్షన్, కాంట్రాక్ట్ వర్కర్స్ రెగ్యులరైజేషన్ కై పోరాడుదాం



జోగులంబ గద్వాల జిల్లా, శుభోదయం న్యూస్: టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా ఈరోజు 31ు7-2025 న జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత కలెక్టర్ ఆఫీసు నుండి ర్యాలీగా వచ్చి కొత్త కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు సి. హనుమంతు టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎం కృష్ణ అధ్యక్షతన ఈ ధర్నాకు ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాల జీవోలు సవరణలకు నోచుకోవడం లేదు. హైకోర్టు ఎన్ని డైరెక్షన్లు ఇచ్చిన ప్రభుత్వము పేడచెవిన పెడుతుంది. 2022లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాలజీవోలకు ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చి గెజిట్ ముద్రించలేదు. నేటికీ దానిపై అతీగతీలేదు. రేవంత్ రెడ్డి అధికారం కు వచ్చిన తర్వాత ఆగమేఘాల మీద అడ్డగోలిగా 73 కనీస వేతనాల జీవోలకు విడిఏ కలిపి ఫిలిమేనరి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ విడుదల కనీస వేతనాల సలహా మండలికి సంబంధం కాని విషయం. గతంలో కనీస వేతనాల సలహా మండలి విడుదల చేసిన ఫైనల్ నోటిఫికేషన్ను తక్షణమే గెజిట్ ముద్రించాలి. కనీస వేతనాలు 26000 ఉండేటట్లు చట్టంలో రూపొందించాలి. వృద్ధాప్యంలో కనీస జీవితం జీవించాలంటే పెన్షన్ 9000 ఉండేటట్లు నిర్ధారించాలని, పని గంటల జీవో నెంబర్ 282 రద్దు చేయాలని, గ్రామపంచాయతీ వర్కర్స్ మిషన్ భగీరథ వర్కర్స్ కేజీబీవీ వర్కర్స్ మిడ్ డే మిల్స్ వర్కర్స్ ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్నా అవుట్ సోర్సింగ్ కాంటాక్ట్ వర్కర్స్ కు చాలా తక్కువ వేతనాలకు 9000 నుండి 15వేల మధ్యన పనిచేస్తూ పది పన్నెండు గంటలు పని చేయించుకుంటున్న ప్రభుత్వం సిగ్గు పడాల్సిన అవసరం ఉంది వీళ్లకు ఎలాంటి పెన్షన్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగ భద్రత ఇవేవీ లేకుండా కార్మికులను మోసం చేస్తూ దగా చేస్తుంది ఇచ్చే అతి తక్కువ వేతనాలు ఆరు నెలలైనా వేతనాలు ఇవ్వకపోవడం మరోపక్క వేతనాల కోతకు గురిచేస్తుంది అదేవిధంగా పెయింటింగ్ వర్కర్స్ భవన నిర్మాణ కార్మికులు,ఆటో, మోటార్, మిల్ మరియు హమాలి కార్మిక వర్గానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు 2 లక్షల మంది పైగా ఉంటారు. వీరందరికీ ఎలాంటి సాంఘిక భద్రత లేదు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన వేతనాల పెంపుదల విషయం స్పందించి తక్షణమే వేతనాలు పెంచాలని తదితర ఈ డిమాండ్లపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు ఊరేగింపులు చేయాలని రాష్ట్ర మహాసభలో పిలుపు అందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు గ్రామపంచాయతీ, భావననిర్మాణాలు, కేజీబీవీ, పెయింటర్స్, బస్సు డ్రైవర్, మధ్యాహ్న భోజన పథక కార్మికులు, మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి చింతరేవుల కృష్ణ, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు చెనరాములు, శంకరన్న మహేశ్వరమ్మ రంగన్న నాగరాజు వెంకటరామిరెడ్డి భీమన్న నల్ల స్వామి బీచ్ పల్లి గ్రామ పంచాయతీ, పెయింటర్ యూనియన్ సలీం రాజు రఫీకు వాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ప్రేమ రాజ్ శేషన్న సవరాజు జయ రాము, బీచుపల్లి బస్సు డ్రైవర్ యూనియన్, మార్లవీడు అనుమంతు, సిద్దయ్య రాఘవేంద్ర జంగయ్య మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు పనులు ప్రారంభించిన టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు



రామాయంపేట (శుభోదయం న్యూస్) జూలై 31: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీనీ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు అన్నారు.రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గురువారం నాడు ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు కాగా సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గతంలో శంకుస్థాపన చేసిన పనులను త్వరలోనే ప్రారంభించి పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం పనులు మున్సిపాలిటీలో ప్రారంభిస్తున్నట్లు రామాయంపేట మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాత రావు,దేవుని జయరాజ్ దేవుని రంజిత్, బసన్నపల్లి మల్లేశం,తొంటవాలి యాదగిరి,భూమా రమేష్ స్థానికులు పుట్టి సాయిలు,మేకల స్వామి, దేవుని రమేష్,బుడ్డ కృష్ణ, అంతంపల్లి మల్లేశం,పల్లె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ మహాసభ గోడప్రతుల ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే

### సాప శివరాములు,నీల నాగరాజు

### బీసీ సంక్షేమ,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), జులై 31 : ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ గోడప్రతుల ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు శివరాములు,నాగరాజు లు మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్ట్ 7న గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైనా ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని బీసీ ఉద్యమ శక్తులను కలుపుకొని జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.10వ సారి జరిగే ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పది వేల మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారన్నారని,ఈ సభకు దేశంలోని అఖిల పక్ష రాజకీయ పార్టీల నేతలను,ఓబీసీ జాతీయ నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలిపారు.ఉదయం 10 గంటలకు గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ మహాసభకు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో జాతీయ స్థాయిలో ఓబీసీలు ఎదుర్కొంటున్న డిమాండ్లపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,నీల నాగరాజు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు మార్కంటి భూమన్న,మాజీ జెడ్పీటీసీ కొత్తపల్లి మల్లన్న,జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్హఫీజ్,గోవర్ధన్,విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు లింగమయ్య,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు..



లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్లమ్మ కుంట జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అధ్యక్షుడు సత్యాంజనేయులు తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ లయన్ మణికంఠ గౌడ్, కో చైర్మన్లు లయన్ డాక్టర్ రాజేష్ గౌడ్, లయన్ డాక్టర్ అశోక్.. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించి తగు జాగ్రత్తలు వివరించారు. అనంతరం వైద్య శిబిరంకు సహకరించిన డాక్టర్ తిరుపతి, ల్యాబ్ టెక్నీషియన్




శ్రీధర్ లను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ రేవతి లయన్స్ క్లబ్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీరామ్, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు కర్ని స్వామి, గవినోళ్ల జైపాల్ రెడ్డి, ఆంబాదాస్, రఘు ప్రసన్న , కట్టా వెంకటేష్, కొండా విజయ్, శరణప్ప, వాకిటి రమేష్, భార్గవ్ రాణా, హెల్త్ సూపర్ వైజర్ నిహారిక , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్....



:జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంను గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ఈ సందర్భంగా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారుల ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్లను ప్రజలకు అందించవలసిందిగా అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ పరంధన్,అర్ ఐ అనూష మరియు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పిస్తాం

- ఈ వారంలోనే కార్యాచరణ అమలు చేస్తాం

-పెద్దపెల్లి జిల్లా ఆర్టిఏ అనాఫిషియల్ మెంబర్ మంథని సురేష్



జిల్లాలోని ప్రతీ ప్రైవేటు పాఠశాల, కళాశాలలో విద్యార్థుల కోసం వినియోగిస్తున్న వాహనాల తనిఖీ, అలాగే విద్యా సంస్థలకు విద్యార్థులందరికీ రవాణాపై అవగాహన చేపట్టనున్నట్లు పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమధ్య మహాదేవపూర్ లో స్కూల్ బస్ కింద పడి చిన్నారి మృతి చెందిన సంఘటన యావత్ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పెద్దపల్లి జిల్లాలోని విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని ప్రతీ ప్రైవేటు పాఠశాల, కళాశాలలో విద్యార్థుల కోసం వినియోగిస్తున్న వాహనాల తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే విద్యా సంస్థలకు విద్యార్థులందరికీ రవాణా పై అవగాహన కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు మార్గదర్శకాల అనుసారం ప్రతీ ప్రైవేటు పాఠశాల, కళాశాలలో వినియోగిస్తున్న వాహనాల తనిఖీ, విద్యా సంస్థలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు అన్ని విద్యా సంస్థలకు పెద్దపల్లి జోన్, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని విద్యా సంస్థలకు బుధవారం పోలీసులు అవగాహన కల్పించారని గుర్తు చేశారు. ఇదే అంశాన్ని జిల్లాలో చట్టపరమైన రవాణా అథారిటీ మార్గదర్శకాలు పాటించని ప్రతీ ప్రైవేటు పాఠశాల, కళాశాలలు, విద్యా సంస్థలను గుర్తించి చర్యలు తీసుకోవడం కోసమే తాను ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్ తెలిపారు. అంతేకాకుండా డ్రైవింగ్ స్కూల్ యజమాన్యాలు ఆర్టిఏ అప్రూవల్ తో నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ స్కూల్ కేవలం డ్రైవింగ్ నేర్పడం వరకు మాత్రమే వాళ్ళ బాధ్యత అని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ జారీకి డ్రైవింగ్ స్కూల్ వారికి సంబంధం లేదన్నారు. రవాణా శాఖ మార్గదర్శకాల మేరకు టెస్టు నిర్వహించి లైసెన్స్ లు జారీ చేయడం జరుగుతుందన్నారు. దీనికి జిల్లాలోని విద్యాసంస్థలు, అధికారులు, ప్రజలు తమ సహకారం అందించాలని సురేష్ కోరారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే రైడ్ కు రెడీ.....

గంటకు 100 కిలోమీటర్ల వేగంతో రయ్ రయ్ మంటూ...

రూ 3573.కోట్లు వ్యయంతో 162. కిలోమీటర్ల హైవే నిర్మాణం

ఈ హైవే లో ప్రయాణం మేర కే టోల్ ఫ్రీ వసూళ్లు 11.చోట్ల టోల్ ప్లాజా లు ఏర్పాటు

మంత్రి తుమ్మల చోరవ తో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు శరవేగంగా



తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 2022 సం"లో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు 2024.కి పనులు పూర్తయి అందుబాటులోకి తీసుకురావాల్సినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో పనులకు తీవ్రంగా ఆటంకం ఏర్పడి 2025 నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి.. ఖమ్మం టు దేవరపల్లి నూతనంగా చేపట్టిన ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే పై గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేందుకు ఖమ్మం జిల్లా నుంచి ఏపీలోని దేవరపల్లి



కలకత్తా, చెన్నై ,నేషనల్ హైవే కు కలుపుతూ నిర్మించే ఖమ్మం టు దేవరపల్లి వరకు 162 కిలోమీటర్ల పొడవు తో రూ.3573 .కోట్లు వ్యయంతో నిర్మిస్తున్న ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయి.ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం తో హైదరాబాదు నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులు విజయవాడకు వెళ్ళనవసరం లేకుండా హైదరాబాదు సూర్యాపేట ఖమ్మం మీదుగా విశాఖపట్నం వెళ్లేందుకు వేసులుబాటు కలుగుతుంది. దీంతో 120 కిలోమీటర్లు ప్రయాణం తగ్గి రెండు గంటల సమయం ఆధా అవుతుంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామాలను తాకకుండా పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంతో చక్కటి ప్రయాణానికి ప్రయాణికులకు సకల వసతులు కల్పిస్తూ.. ఈ హైవే రైడ్ కు రెడీ గా సిద్ధమవుతుంది. దీంతో.గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వర త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ, ఆంధ్ర, తెలంగాణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు,....



### ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పనులను 5 బ్లాక్లుగా.

ఖమ్మం టు దేవరపల్లి 162. కిలోమీటర్లు మేర పొడవున్న ఈ రహదారిని ఐదు బ్లాకులుగా విభజించి ఖమ్మం జిల్లా లో విస్తరించి ఉన్న 105.22. కిలో మీటర్లను విస్తరించి ఉన్న రహదారి ని మూడు బ్లాకులుగా ఏపీ రాష్ట్రంలో విస్తరించి ఉన్న 56.88 కిలోమీటర్లు విస్తరించి ఉన్న రహదారిని రెండు బ్లాక్ల్ గా విభజించి నిర్మాణ పనులు కొనసాగించగా ఖమ్మం జిల్లా లో జులై నాటికి 90% మేర పనులు పూర్తయ్యాయి. ఏపీలోని రెండు బ్లాకుల్లో 88% నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ కేవలం 3.3.కిలోమీటర్ల మేర కోర్టు కేసు ఉండటంతో పనులకు జాప్యం జరగటంతో వాటికి ఇటీవల కోర్టు కేసు పూర్తవటంతో శరవేగంగా పనులు పూర్తయిస్తున్నాయి. ఖమ్మం జిల్లా లో మొదటి బ్లాక్ లో రైల్వే లైన్ నిర్మాణం పనులు, పొద్దుగూరు వద్ద విద్యుత్ హై టెన్షన్ లైన్ మూడో బ్లాక్లో కు కల్లూరు మండలం లో నాగార్జున్ సాగర్ కాలువ వద్ద పనులకు ఆటంకం ఏర్పడ గా డిజైన్ మార్పుతో పనులు శరవేగంగా పూర్తవు తున్నాయి. దీంతో ఖమ్మం టు దేవరపల్లి హైవే పనులు 90 శాతం మేరకు పూర్తయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

### ప్రయాణం మేరకే టోల్ ఫ్రీ వసూళ్లు....

దేశం లో ఎక్కడా లేని విధంగా ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై ఎంత మేరకు ప్రయణీస్తా రో అంతవరకే టోల్ ఫ్రీ వసూలు చేసే విధంగా అత్యాధునిక టెక్నాలజీ తో శాటిలైట్ కెమెరాలతో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రజలకు అందుబాటులోకి రానుంది.162 కిలోమీటర్ల పొడవున్న ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కు 11.చోట్ల టోల్ ప్లాజా ను ఏర్పాటు కానుంది. గ్రీన్ ఫీల్డ్ హైవే పై కి టూవీలర్లు, ఆటోలు వంటి ఇతర వాహనాలకు పర్మిషన్ లేదని కేవలం లారీలు, బస్సులు, హెవీ వాహనాలకు మాత్రమే పర్మిషన్ కల్పిస్తున్నట్లు గ్రీన్ ఫీల్డ్ అధికారులు తెలిపారు, సత్తుపల్లి నియోజకవర్గానికి దేశంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గంలో 20.కిల్లో మీటర్ల కు ఎగ్జిట్ చోప్పన సత్తుపల్లి కీ మూడు చోట్ల ఎగ్జిట్లను ఏర్పాటు చేయడంతో పాటు ఇంటర్నల్ సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేయటంతో సత్తుపల్లి,పెనుబల్లి, కల్లూరు, నూజివీడు, విసన్నపేట, గంపలగూడెం,నేమలి, తిరువూరు, చింతలపూడి ,అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రు గొండ్ర కొత్తగూడెం, పాల్వంచ తో పాటు పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు..

### మంత్రి తుమ్మల చోరవ తో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పరుగులు....

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చోరవ తో ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాణ పనులు చక చగా జరుగుతున్నాయి. పలు దాపాలుగా గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతో మాట్లాడాతూ, పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలు, సమావేశంలు నిర్వహిస్తూ,పనుల ఆటంకాలను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పలు దపాలుగా చర్చలు జరిపి పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చోరవ చూపుతున్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి మూడు ఎగ్జిట్లను ఏర్పాటు చేయుటకు దత్త ప్రభుత్వం తో పాటు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పనులకు తుమ్మల కృషి చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు ఆగస్టు 15 కల్లా పనులు పూర్తి చేసి తెలంగాణ రాష్ట్ర,ఆంధ్ర ప్రజలకు అందుబాటు లోకి తీసుకొస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేస్తున్నారు,.............

## తెలంగాణ రైతు సంఘం ఇల్లంతకుంట మండల కమిటీ ఎన్నిక







గురువారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ, ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాల రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కార దిశగా నిరంతరం పోరాటం చేసే విధంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అని అన్నారు. మండల అధ్యక్షులుగా జవాజి అనిల్, ప్రధాన కార్యదర్శిగా తిప్పరపోయిన శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా చింతలకౌశిక్, ఉపాధ్యక్షులుగా ఉజ్జోతుల రవి, కుమార్, రమేష్, కమిటీసభ్యులుగా వెంకటేశ్వర్లు, తిరుపతి, ప్రశాంత్, సురేష్, రాజు, ఓదెలు, వీరిని ఏక గ్రీవంగాఎన్నుకోవడం జరిగినది అని తెలిపారు.

## గుండ్ల రాకేష్ కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



హైదరాబాదులో షటిల్ ఆడుతూ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందిన తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. గురువారం రాకేష్ దశదిన




కర్మ తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు దంపతులను ఆయన ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అభయం ఇచ్చారు. అనంతరం రాకేష్ ను ఖననం చేసిన ప్రదేశాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు జివిఆర్, నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, పెరిక నాగేశ్వరరావు, గుండ్ల నాగయ్య, కోడూరు వీర కృష్ణ, రఘు తదితరులన్నారు.

## 'సిగాచీ' ఘటనపై హైకోర్టులో పిటిషన్.. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై పిల్ దాఖలు చేసిన కే బాబు అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు లేకపోవడంతో పేలుడు కారణమని పిటిషనర్ ఆరోపించారు. పేలుడు కారణంగా చనిపోయిన వారిలో ఇంకా ఎనిమిది మంది ఆచూకీ ఇప్పటి వరకు దొరకలేదని ధర్మాసనానికి పిటిషన్ తెలిపారు. బాధితులకు పరిహారం ప్రకటించినా ఇంకా చెల్లించలేదని పిటిషనర్ న్యాయవాది తెలిపారు. సిగాచీ పరిశ్రమ యజమానిని ఇప్పటి వరకు అరెస్టు చేయలేదని, ప్రమాదంపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను బయటపెట్టాలన్న న్యాయవాది కోర్టును కోరారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలోని పాశమైలారం వద్ద ఉన్న సిగాచీ ఫ్యాక్టరీలో గత నెల 30న ఉదయం సమయంలో పేలుడు సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో 143 మంది కార్మికులు ఫ్యాక్టరీలో ఉన్నారు. ఇందులో 61 మంది కార్మికులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మరో 40 మంది కార్మికులు మరణించినట్లుగా కంపెనీ ప్రకటించింది. ఎనిమిది మంది మృతదేహాలు ఇప్పటి వరకు ఆచూకీ దొరకలేదు. ప్రమాదంలో 30 మందికిపైగా కార్మికులు గాయపడ్డట్లుగా కంపెనీ తెలిపింది. మృతుల కుటుంబాలకు కంపెనీ రూ.కోటి పరిహారం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని.. గాయపడ్డ కార్మికులకు వైద్యం అందజేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటి వరకు ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం విషయంలో స్పష్టత లేదంటూ పిటిషనర్ తెలిపారు. పేలుడు ఘటనపై కేసు విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆయన పిటిషనర్‌ను కోరారు.

## పార్లమెంట్ ఆవరణలో సైకిల్ ఎక్కి సందడి చేసిన బాలయ్య..



నందమూరి బాలయ్య ఇటు సినిమాలు అటు రాజకీయాలతో బిజీగా గడుపుతున్నారు. కొద్ది రోజులుగా అఖండ 2 చిత్ర షూటింగ్‌తో బిజీగా ఉన్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పార్లమెంటు ఆవరణలో సందడి చేశారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను ప్రతి రోజు పార్లమెంటుకు సైకిల్‌పై వస్తానని చెప్పి ఆ సైకిల్‌ని బాలకృష్ణకు చూపించారు నందమూరి బాలయ్య ఇటు సినిమాలు అటు రాజకీయాలతో బిజీగా గడుపుతున్నారు. కొద్ది రోజులుగా అఖండ 2 చిత్ర షూటింగ్‌తో బిజీగా ఉన్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పార్లమెంటు ఆవరణలో సందడి చేశారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను ప్రతి రోజు పార్లమెంటుకు సైకిల్‌పై వస్తానని చెప్పి ఆ సైకిల్‌ని బాలకృష్ణకు చూపించారు. బాలయ్య ఆ సైకిల్‌పై ఎక్కి కాసేపు సందడి చేశారు. అనంతరం ఆయన పార్టీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓంబిర్లాతో సమావేశమయ్యారు.అనంతరం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతులు అందజేసినట్టు తెలుపస్తుంది.. అయితే సైకిల్ ఎక్కి సందడి చేసిన బాలయ్య వీడియో ఇప్పుడు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది.నటసింహం నందమూరి బాలకృష్ణ వరుస హిట్స్‌తో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం అఖండ 2 అనే చిత్రం చేస్తుండగా, ఈ మూవీ హిట్ అయితే ఆయన ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ చేరుతుంది. "అఖండ 2 తాండవం" కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అఖండ చిత్రం భారీ విజయం సాధించడంతో అఖండ 2 కూడా రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ విశ్వసిస్తున్నారు. అయితే ఈ సినిమా తర్వాత బాలయ్య సాలిడ్ లైనప్ తో సిద్ధంగా ఉండగా ఈ చిత్రాల్లో విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కలయికలో మూడోసారి వర్క్ చేయనున్నారు అనే టాక్ కూడా వినిపిస్తుంది.గతంలో క్రిష్ తో గౌతమి పుత్ర శాతకర్ణి, ఎన్టీఆర్ బయోపిక్ చిత్రాలు చేసిన విషయం తెలిసిందే. వీటి తర్వాత హ్యాట్రిక్ సినిమా కోసం రెడి అవుతున్నారట. మరి ఈ సినిమా కోసం బాలయ్య మరోసారి డ్యూయల్ రోల్ చేసేందుకు రెడీగా ఉన్నట్టు టాక్ నడుస్తుంది. ఇప్పటికే క్రిష్.. బాలయ్యని కలిసి కథ వినిపించగా, అది ఎంతగానో నచ్చడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట.త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడనుందని అంటున్నారు. బాలయ్య ఇపుడు వరకు ఎన్నో సినిమాలలో డ్యూయల్ రోల్ చేయగా, ఇప్పుడు క్రిష్ సినిమా కోసం మళ్లీ రెండు పాత్రల్లో అలరించనున్నారని తెలిసి ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. పార్లమెంట్ ఆవరణలో సైకిల్ ఎక్కి సందడి చేసిన బాలయ్య.. నందమూరి బాలయ్య ఇటు సినిమాలు అటు రాజకీయాలతో బిజీగా గడుపుతున్నారు. కొద్ది రోజులుగా అఖండ 2 చిత్ర షూటింగ్‌తో బిజీగా ఉన్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పార్లమెంటు ఆవరణలో సందడి చేశారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను ప్రతి రోజు పార్లమెంటుకు సైకిల్‌పై వస్తానని చెప్పి ఆ సైకిల్‌ని బాలకృష్ణకు చూపించారు

## 15వ సారి టాస్ ఓడిన టీమిండియా.. 32,678 సార్లకు ఒకసారి ఇలా



అంతర్జాతీయ మ్యాచుల్లో టీమిండియా వరుసగా 15వ సారి టాస్ ఓడింది. ఇవాళ ఓవల్‌లో ఇంగ్లండ్‌తో ప్రారంభమైన అయిదో టెస్టులోనూ శుభమన్ గిల్ టాస్ ఓడిపోయాడు. ఈ సిరీస్‌లో అయిదు మ్యాచుల్లోనూ అతను టాస్‌ను కోల్పోయాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి వరుసగా ఇండియా 15 టాస్‌లను ఓడింది.ఓవల్: అంతర్జాతీయ మ్యాచుల్లో టీమిండియా వరుసగా 15వ సారి టాస్ ఓడింది. ఇవాళ ఓవల్‌లో ఇంగ్లండ్‌తో ప్రారంభమైన అయిదో టెస్టులోనూ శుభమన్ గిల్ టాస్ ఓడిపోయాడు. ఈ సిరీస్‌లో అయిదు మ్యాచుల్లోనూ అతను టాస్‌ను కోల్పోయాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి వరుసగా ఇండియా 15 టాస్‌లను ఓడింది. క్రికెట్ చరిత్రలో ఇదో కొత్త రికార్డు. ఓ జట్టు వరుసగా అన్ని సార్లు టాస్ ఓడిపోవడం ఇదే మొదటిసారి. 32,768 సార్లకు ఒకసారి ఇలా జరిగినట్లు విశ్లేషకులు అంచనా వేశారు. అంటే 0.003 శాతం ఇలా జరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.రోహిత్ శర్మ నుంచి కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన గిల్.. ఇంగ్లండ్ సిరీస్‌లో వరుసగా అయిదు టెస్టుల్లో టాస్ ఓడాడు. అంతకముందు అంతర్జాతీయ మ్యాచుల్లో ఇండియా రెండు టీ20, 8 వన్డేల్లోనూ టాస్‌ను కోల్పోయింది. అయితే 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఓ జట్టు అన్నింటిలో టాస్‌ను కోల్పోవడం ఇది 14వసారి. 2018లో ఇంగ్లండ్‌లో టూర్ చేసిన ఇండియా అన్ని మ్యాచుల్లో టాస్ ఓడింది.ఇవాళ ఓవల్‌లో ప్రారంభమైన టెస్టులో తాజా సమాచారం ప్రకారం ఇండియా 17 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 44 రన్స్ చేసింది.

## ఆగస్టు 3న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష.. 10 గంటలకు అడ్మిట్ కార్డులు విడుదల




దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నీట్ పీజీ 2025 పరీక్ష ఆగస్టు 3న జరుగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఇప్పటికే పూర్తిచేసింది.హైదరాబాద్: దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నీట్ పీజీ 2025 పరీక్ష ఆగస్టు 3న జరుగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఇప్పటికే పూర్తిచేసింది. వచ్చే ఆదివారం (ఆగస్టు 3న) ఉదయం 9 నుంచి 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహించనుంది. అయితే పరీక్షకు 4 రోజుల ముందు అంటే జూలై 31న అడ్మిట్ కార్డులను ఎన్‌బీఈఎంఎస్ విడుదల చేయనుంది. గురువారం ఉదయం 10 గంటలకు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచనుంది. అభ్యర్థులు తమన హాల్‌టికెట్‌ను తమ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ను ఎంటర్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా డాక్టర్ ఆఫ్ మెడిసిన్ మాస్టర్ ఆఫ్ సర్జరీ , పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా, పోస్ట్ ఎంబీబీఎస్ డిప్లొమాట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ డాక్టరేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.పరీక్ష రోజున విద్యార్థులను 45 నిమిషాలకు ముందే ఎగ్జామ్ సెంటర్లలోకి అనుమతిస్తారు. దేశవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మందికిపైగా విద్యార్థులు నీట్ పీజీ రాయనున్నారు. తెలంగాణ నుంచి సుమారు 10 వేల మంది రాసే అవకాశం ఉన్నట్లు అంచనా. వీరికోసం హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 3 నాటికి ఫలితాలు వెలువడనున్నాయి. కాగా, జూన్ 15న రెండు షిఫ్టుల్లో ఈ పరీక్ష జరగాల్సి ఉండగా.. ఒకే షిఫ్టులో నిర్వహించాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో ఎన్‌బీఈఎంఎస్ ఆగస్టు 3కు పరీక్షను వాయిదా వేసింది. గతేడాది దేశంలోని అన్ని మెడికల్ కాలేజీల్లో మొత్తం 25,791 సీట్లను కేటాయించారు.

## దేశంలోని 10 రాష్ట్రాల్లో 41 బర్డ్ ఫ్లూ కేసులు.. రాజ్యసభకు కేంద్రం లిఖితపూర్వక సమాధానం



ఈ ఏడాది ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 41 బర్డ్ ఫ్లూ కేసులునమోదయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని తెలిపింది. బుధవారం రాజ్యసభ కు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖల మంత్రి ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ బఘేల్ పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 41 బర్డ్ ఫ్లూ కేసులునమోదయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని తెలిపింది. బుధవారం రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ శాఖల మంత్రి ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ బఘేల్ పేర్కొన్నారు. అయితే ఈ ఇన్‌ఫెక్షన్‌లు పక్షి జాతికి చెందని పులి, సింహం, చిరుత, దేశవాలీ పిల్లుల్లో కూడా కనిపించాయని మంత్రి తెలిపారు.అంటే మానవుల్లో కూడా బర్డ్ ఫ్లూ రిస్క్ పెరిగే ప్రమాదం ఉందనడానికి ఇది సంకేతమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై 24 నాటికి భారత్‌లో మొత్తం 41 బర్డ్ ఫ్లూ కేసులు వెలుగుచూశాయని, గడిచిన ఐదేళ్లలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఈ సంఖ్య తక్కువేనని తెలియజేశారు. 2024లో జూలై 24 నాటికి 49 కేసులు నమోదయ్యాయని, 2021లో అత్యధికంగా 118 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. అతి తక్కువగా 2023లో 15 కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు.ఇప్పటివరకు మహారాష్ట్ర, ఛత్తీసగఢ్, జార?ండ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదయ్యాయని మంత్రి తన రిటన్ రిప్లేలో పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ నియంత్రణకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు

## ఆగస్టు 4 నుంచి భారత్‌లో ఫిలిప్పైన్స్ అధ్యక్షుడి పర్యటన



ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ ఆగస్టు 4 నుంచి భారత్ లో పర్యటించనున్నారు. ఆగస్టు 4 నుంచి 8 వరకు పర్యటన కొనసాగనుంది. ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ ఆగస్టు 4 నుంచి భారత్ లో పర్యటించనున్నారు. ఆగస్టు 4 నుంచి 8 వరకు పర్యటన కొనసాగనుంది. ప్రధాని నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు ఆయన భారత్‌కు వస్తున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు మార్కోస్‌తోపాటు ఆయన సతీమణి మడామే లూయిస్ ఆరనేటా మార్కోస్ కూడా భారత్‌కు రానున్నారు. వారితోపాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రతినిధులతో కూడిన ఉన్నతస్థాయి బృందం కూడా వారితోపాటు భారత్‌కు రానుంది. ఆగస్టు 8న బెంగళూరులో పర్యటించి ఫిలిప్పైన్స్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.కాగా మార్కోస్ ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు అయిన తర్వాత భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. పర్యటనలో భాగంగా మార్కోస్ ఆగస్టు 5న ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యి పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో కూడా మార్కోస్ భేటీ కానున్నారు. కాగా భారత్, ఫిలిప్పైన్స్ మధ్య 1949 నవంబర్ నుంచి దౌత్య సంబంధాలు మొదలయ్యాయి.అప్పటి నుంచి రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సముద్ర సహకార, వ్యవసాయ, ఆరోగ్య, ఫార్మా, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పరస్పర సంబంధాలు బలపడుతూ వస్తున్నాయి

## శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తి నీటి విడుదల

### నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లను ఎత్తి దిగువకు అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు.



అమరావతి : నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లను ఎత్తి దిగువకు అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల సుంకేశుల నుంచి శ్రీశైలానికి 2.93 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా స్పిల్‌వే నుంచి 2.16 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగుల వరకు నీరుంది.ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215. 80 టీఎంసీలకు ప్రస్తుతం 203.40 టీఎంసీల నీరు నిలువ ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేసి 65,972 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. విద్యుదుత్పత్తి కోసం 10 గేట్లు ఎత్తి 16,600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.పులిచింత ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.44 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 2.51 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 45.77 టీఎంసీలకు గాను ప్రస్తుతం 39.83 టీఎంసీల నీరు నిలువ ఉంది.

## విరిగిన ఫెయిర్ గ్రౌండ్ రైడ్.. 25 మందికి గాయాలు..



సౌదీ అరేబియా లోని ఓ అమ్యూజ్‌మెంట్ పార్క్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఫెయిర్ గ్రౌండ్ రైడ్ ఒక్కసారిగా విరిగిపోయింది సౌదీ అరేబియా లోని ఓ అమ్యూజ్‌మెంట్ పార్క్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఫెయిర్ గ్రౌండ్ రైడ్ ఒక్కసారిగా విరిగిపోయింది ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.తైఫ్‌లోని గ్రీన్ మౌంటైన్ పార్క్‌లో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. పార్క్ సందర్శనకు వచ్చిన వారు ఎంతో సరదగా రైడ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఇంతలో ఫెయిర్ గ్రౌండ్ రైడ్ మధ్య భాగం ఒక్కసారిగా విరిగి కిందపడిపోయింది. ఈ ప్రమాదంలో ఒకరు గాల్లోకి ఎగిరి నేలపై పడిపోయారు. ఈ ఘటనలో దాదాపు 25 మంది గాయపడ్డారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఖలీజ్ టైమ్స్ నివేదించింది. సమాచారం అందుకున్న సెక్యూరిటీ, ఎమర్జెన్సీ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## ఆకాశాన్నంటుతున్న ధరలు.. రెండో త్రైమాసికంలో 3శాతం పెరిగిన బంగారం డిమాండ్..!



ఈ ఏడాది రెండో త్రైమాసికంలో బంగారం డిమాండ్ మూడుశాతం పెరిగి 1,249 టన్నులకు చేరుకుంది. ధరలు ఆకాశాన్ని అంటుతున్నా డిమాండ్ పెరగడం విశేషం. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం.. వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో బంగారం డిమాండ్‌ను నిలుపుకోవడంతో పెట్టుబడుల ప్రవాహనం కొనసాగడంతో త్రైమాసికంలో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. ఈ ఏడాది రెండో త్రైమాసికంలో బంగారం డిమాండ్ మూడుశాతం పెరిగి 1,249 టన్నులకు చేరుకుంది. ధరలు ఆకాశాన్ని అంటుతున్నా డిమాండ్ పెరగడం విశేషం. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం.. వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో బంగారం డిమాండ్‌ను నిలుపుకోవడంతో పెట్టుబడుల ప్రవాహనం కొనసాగడంతో త్రైమాసికంలో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతదేశ బంగారం డిమాండ్ 10 శాతం తగ్గి 134.9 టన్నులకు చేరుకుందని ప్రపంచ బంగారు మండలి గురువారం తెలిపింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది 149.7 టన్నులుగా ఉన్నది. విలువ పరంగా ఈ క్యాలెండర్ సంవత్సరం రెండవ త్రైమాసికంలో బంగారం డిమాండ్ 30 శాతం పెరిగి రూ.1,21,800 కోట్లకు చేరుకుంది. ఇది 2024 ఇదే కాలంలో రూ.93,850 కోట్లుగా నమోదైంది. మరో వైపు బంగారం ధరలు మొదటిసారిగా తులానికి గ్రాములకు రూ.లక్ష మార్క్‌ను అధిగమించింది.వాణిజ్య ఉద్రిక్తతలు, వివిధ దేశాల మధ్య యుద్ధ భయాలు తదితర కారణాలతో ఈ ఏడాది ప్రారంభంలో మార్కెట్లు అస్థిరతను ఎదుర్కొన్నాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ సీనియర్ మార్కెట్ విశ్లేషకుడు లూయిస్ స్ట్రీట్ పేర్కొన్నారు. ఈ ఏడాది తొలి అర్ధభాగంలో బంగారం డాలర్ పరంగా 26శాతం లాభాలను నమోదు చేసింది. బంగారం డిమాండ్‌ను పెంచడంలో గోల్డ్ ఈటీఎఫ్‌లు కీలకంగా పని చేశాయి. రెండో త్రైమాసికంలో 170 టన్నుల మేర పెట్టుబడులు వచ్చాయి. 2024 రెండవ త్రైమాసికంలో స్వల్ప అమ్మకాలు నమోదయ్యాయి. గోల్డ్ ఈటీఎఫ్‌లు 2020 నుంచి తొలి అర్ధభాగంలోనే ఎక్కువగా పెట్టుబడులు చూశాయి. తొలి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో పెట్టుబడుల ప్రవాహం కొనసాగగా.. వరల్డ్ గోల్డ్ ఈటీఎఫ్ డిమాండ్ 397 టన్నులకు చేరుకుంది. మొత్తం బార్ అండ్ కాయిన్ పెట్టుబడులు సంవత్సరానికి 11 శాతం పెరిగి 307 టన్నులకు చేరుకున్నాయని నివేదిక పేర్కొంది. చైనా పెట్టుబడిదారులు 115 టన్నులతో అగ్రస్థానంలో ఉన్నది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 44 శాతం గణనీయమైన పెరుగుదల నమోదైంది. భారతీయ పెట్టుబడిదారులు కొనసాగించారు. మరో వైపు ఆభరణాల డిమాండ్ తగ్గుతూ వస్తున్నది. వినియోగ పరిమాణం 14 శాతం తగ్గి 2020 కొవిడ్ సమయంలో అత్యల్ప స్థాయికి చేరుకున్నది.

## ట్రంప్ సుంకాలు.. రెండో సెషన్‌లో నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోసెషన్‌లో నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 24,800 పాయింట్ల కంటే దిగువన ముగిసింది. సెన్సెక్స్ 296 పాయింట్లకుపైగా పతనమైంది. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోసెషన్‌లో నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 24,800 పాయింట్ల కంటే దిగువన ముగిసింది. సెన్సెక్స్ 296 పాయింట్లకుపైగా పతనమైంది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. ఆగస్టు ఒకటి నుంచి భారత్ నుంచి వచ్చే అన్ని వస్తువులపై 25శాతం సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు, సైనిక ఆయుధాలను కొనుగోలు చేయడంపై ట్రంప్ సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఉదయం మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ఏ దశలోనూ సూచీలు మళ్లీ కోలుకోలేదు.ఉదయం 80,695.50 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 81,803.27 పాయింట్ల గరిష్టానికి చేరుకొని.. అత్యల్పంగా 80,695.15 పాయింట్లకు పడిపోయింది. చివరకు 296.28 పాయింట్లు నష్టపోయి.. 81,185.58 వద్ద ముగిసింది. నిఫ్టీ 86.70 పాయింట్లు తగ్గి.. 24,768.35 పాయింట్లు వద్ద కొనసాగుతున్నది. దాదాపు 1,490 షేర్లు లాభపడగా.. 2,365 షేర్లు పతనమయ్యాయి. హెచ్‌యూఎల్, జియో ఫైనాన్షియల్, ఎటర్నల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. అయితే, నష్టపోయిన వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, సన్ ఫార్మా ఉన్నాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7 శాతం తగ్గాయి. ఎఫ్ఎంసీజీ 1.4శాతం పెరగ్గా.. ఐటీ, మెటల్ 1.4 శాతం పెరగ్గా.. ఐటీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, రియాల్టీ, టెలికాం 0.5-1.8 శాతం వరకు పతనమయ్యాయి.